షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

1St Year Happy Work Anniversary.

Good for Health

Best for Readers

THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 335 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 04 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 335 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 04 December 2025 PAGES : 8 PRICE : 3/-

## జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్

అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్

గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు

ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 03)

జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు.పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల -మిగతా 2లో

## వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..

# గత పాలనను సరిదిద్దుతాం

'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం

అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం

సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి

ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 03)

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం 'పంచసూత్రాల'ను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. 'రైతన్నా... మీ కోసం' సభలో ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు.గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను, ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22-ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, -మిగతా 2లో



## జీఎంఆర్ అధికారులతో మంత్రి లోకేశ్ భేటీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,డిసెంబర్ 03)

విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణలో పేరుపొందిన జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో ఏపీ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఇక్కడ పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడితో కలిసి సమావేశమయ్యారు. విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై చర్చించి దాని అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల విశాఖ ప్రాంతం విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణల కేంద్రంగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నట్లు తెలిపింది. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడడంతో పాటు రాష్ట్రంలో ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేస్తుందని ప్రకటించింది. ఈ సమావేశంలో జీఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిషోర్, సి.ప్రసన్న, పీయూష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వలసలపై ఆంక్షలు.. ఆ దేశాలకే నష్టం: జైశంకర్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,డిసెంబర్ 03)

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే.. వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్లే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు."నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఈ సంక్షోభానికి ఎటువంటి సంబంధం లేదు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే.. అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక -మిగతా 2లో




## రాజధానిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యం: మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 03)

రాజధాని అమరావతిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. 133.3 కి.మీ పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు."రాజధాని పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండలో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్‌కు ప్రణాళిక రూపొందించాం. జనవరి నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేస్తాం. సీజన్‌లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుంది. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్‌లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతుంది. రాజధాని రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. -మిగతా 2లో



## ఉక్రెయిన్‌కు సముద్రంతో రుణం తీర్చేస్తాం: పుతిన్ స్ట్రాంగ్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,డిసెంబర్ 03)

నల్ల సముద్రంలో రష్యా 'షాడో ఫ్లీట్' ట్యాంకర్లపై తరచూ డ్రోన్ దాడులు జరుగుతుండటంపై అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ దాడులకు కారణమైన ఉక్రెయిన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. "దీనికి పరిష్కారం సముద్రంతో ఉక్రెయిన్‌కున్న సంబంధాలను తెంచేయడమే..! అప్పుడే ఈ పైరసీ దాడులు ఆగుతాయి" అని పుతిన్ తన టెలివిజన్ ప్రసంగంలో స్పష్టం చేశారు.అయితే, కీవ్‌కు ఏవిధంగా సముద్రమార్గాన్ని మూసేయనున్నారన్న విషయాలను పుతిన్ వెల్లడించలేదు. ఉక్రెయిన్ నౌకలపై దాడులను మరింత పెంచుతామని రష్యా అధ్యక్షుడు హెచ్చరించారు. కీవ్‌కు సాయం చేసే దేశాల ట్యాంకర్ల పైనా చర్యలు తీసుకుంటామన్నారు. దక్షిణ, తూర్పు ఉక్రెయిన్ లోని కొన్ని ప్రాంతాలను మాస్కో ఇప్పటికే స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఒడెసా సహా ప్రధాన పోర్టులన్నీ ఇంకా కీవ్ అధీనంలోనే ఉన్నాయి.కాగా.. మంగళవారం రష్యా జెండాతో ఉన్న ఓ ఆయిల్ ట్యాంకర్‌పై తుర్కియే తీరంలో డ్రోన్ దాడి జరిగింది. అయితే ఈ దాడి నుంచి నౌకలోని 13 మంది సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. -మిగతా 2లో

## మొంథాతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

తుపాను మిగిల్చిన నష్టం రూ.6,352 కోట్లు

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు నివేదిక సమర్పించిన మంత్రులు నారా లోకేశ్, అనిత

వ్యవసాయ రంగానికి తగిలిన దెబ్బ గురించి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వివరణ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,డిసెంబర్ 03)

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబరులో సంభవించిన మొంథా తుపాను కారణంగా వివిధ రంగాలకు రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనితలు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌లకు తెలిపారు. వారు మంగళవారం కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, -మిగతా 2లో

## జగన్ పెట్టించినవి అక్రమ కేసులు కాబట్టే వీగిపోతున్నాయ్

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 03)

'ముఖ్యమంత్రి చంద్రబాబు ఏనాడూ తప్పు చేయలేదు. జగన్ ప్రభుత్వంలో ఆయనపై అనేక తప్పుడు కేసులు బనాయించారు. కాబట్టే అవి వీగిపోతున్నాయి' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర -మిగతా 2లో



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## దివ్యాంగుల చట్టం పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 3)

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పరిష్కరించుకొని బుధవారం కనిగిరి పట్టణం నందుగల ఎస్కెఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నందు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని చట్టం పై అవగాహన కలిగించారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి ఉచిత న్యాయ సలహాలు తీసుకోవచ్చునని ఏ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. దివ్యాంగుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్‌రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వ్యవసాయ బలోపేతానికి పంచసూత్రాలు..

# గత పాలనను సరిదిద్దుతాం

పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం-2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి పొలానికి నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మొంథాతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

ఇతర ఎంపీలతో కలిసి తుపాను నష్టంపై రాష్ట్రప్రభుత్వం తరఫున నివేదిక అందజేశారు.

ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా రాష్ట్రంలో మౌలిక సౌకర్యాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు అమిత్‌షాకు వివరించారు. "తుపాను వల్ల 24 జిల్లాల్లోని 3,109 గ్రామాలు ప్రభావితం అయ్యాయి. 9.53 లక్షల మంది నష్టపోయారు. రాష్ట్రప్రభుత్వం 1.92 లక్షలమందిని 2,471 పునరాస కేంద్రాలకు తరలించింది. ప్రతి తుపాను ప్రభావిత కుటుంబానికి రూ.3,000 చొప్పున సాయం అందించాం. కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాల కల్పన, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి చర్యలు చేపట్టింది. ఎన్‌డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు కావాలి. నవంబరు 12న మేం సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది" అని కేంద్ర హోంమంత్రికి వివరించారు.

# వలసలపై ఆంక్షలు.. ఆ దేశాలకే నష్టం: జైశంకర్

విధానాల ఫలితమే. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపారాలను విదేశాలకు విస్తరించాయి. ఇది వారి వ్యూహం. కాబట్టి.. ఈ సమస్యలకు స్వయంగా పరిష్కార మార్గాలు కనుగొనాలి.

**బెంగాల్‌లో ఎస్ఐఆర్.. మోదీ కీలక వ్యాఖ్యలు**

నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలనేవి ఇరుపక్షాలకు ప్రయోజనమని పాశ్చాత్య దేశాలు గుర్తించాలి. ఒకవేళ పెద్దఎత్తున ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి. ప్రపంచం అధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ.. నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుంది. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదు" అని జైశంకర్ (%ఐ అబిరిరీనీబిదీదిబిజీ%) పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లను సమతుల్యం చేసుకునేందుకు పాశ్చాత్య దేశాలు చివరకు ఓ మార్గాన్ని కనుగొంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# జగన్ పెట్టించినవి అక్రమ కేసులు కాబట్టే వీగిపోతున్నాయ్

కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ తప్పులు చేయకపోతే సీబీఐ కేసుల్లో కోర్టుకు వెళ్లకుండా సాకులు చెబుతూ 12 ఏళ్లుగా ఎందుకు తప్పించుకుని తిరుగుతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబుపై పెట్టిన ఫైబర్‌నెట్ కేసు అన్యాయమైందని కోర్టులో రుజువైందన్నారు. 2014-19 మధ్య మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలైతే అన్యాయంగా చంద్రబాబుపై కేసు పెట్టారని అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థలో 2.30 లక్షల మంది శిక్షణ పొందితే.. అక్రమాలు జరిగాయని కేసు పెడతారా అని ప్రశ్నించారు. రాజశేఖరరెడ్డి నుంచి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నా ఒక్క కేసునూ నిరూపించలేకపోయారని గుర్తుచేశారు. వైకాపా హయాంలో జగన్ బ్యాచ్ చెప్పిన మద్యమే తాగాలి.. నగదు మాత్రమే కట్టాలనే విధానం తెచ్చారని, మద్యంలోనే రూ.3,500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు.

# జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్

కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

# రాజధానిలో 30 శాతం గ్రీనరీకి అధిక ప్రాధాన్యం: మంత్రి నారాయణ

29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు రైతులకు ఇవాల్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం" అని నారాయణ తెలిపారు.

# ఉక్రెయిన్‌కు సముద్రంతో రుణం తీర్చేస్తాం: పుతిన్ స్ట్రాంగ్ వార్నింగ్

అంతకుముందు గత శనివారం నల్ల సముద్రంలోని రెండు ట్యాంకర్లపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు పాల్పడింది. రష్యా పోర్టులకు చమురు లోడ్ చేసుకునేందుకు వెళ్తున్న ఈ నౌకలను కీవ్ లక్ష్యంగా చేసుకుంది. ఈ నౌకల వల్లే యుద్ధం చేయడానికి రష్యాకు పెద్ద మొత్తంలో డబ్బు సమకూరుతోందని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ స్పందించారు. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు అమెరికా-రష్యాల మధ్య జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లభించలేదు. భూభాగాల స్వాధీనంపై ఎటువంటి రాజీకి రాలేదని క్రెమ్లిన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ మంగళవారం రాత్రి పుతిన్ బృందంతో చర్చలు జరిపారు. ఈ భేటీ నిర్మాణాత్మకంగా జరిగిందని, అమెరికా చూపించిన కొన్ని పరిష్కారాలపై చర్చించామని రష్యా ప్రతినిధులు వెల్లడించారు. అయితే, కొన్ని ప్రతిపాదిత పరిష్కారాలు తమకు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. అందువల్ల వాటిని తాము తిరస్కరించినట్లు తెలిపారు.

# సేంద్రియ పద్ధతి వ్యవసాయంతో అధిక లాభాలు పొందాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 3)

సేంద్రీయ పద్ధతి ద్వారా వ్యవసాయం చేసి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జె పంగులూరు మండలంలోని చందలూరు గ్రామం, రామాలయంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికారిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా బాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం వారు ఏర్పాటుచేసిన 9 విధానాల్లో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ఆయన ఆరా తీసి,







వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత నెల తేది.24.11.2025 నుండి 29.11.2025 వరకు రైతన్న మీ కోసం వారోత్సవాలు నిర్వహించడమైనదని, ఇప్పుడు రైతన్న మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని జిల్లాలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. రైతులు వ్యవసాయంలో అధిక మోతాదులో క్రిమి సంహారక మందులను ఉపయోగించి, అధిక మొత్తం వెచ్చించి, దిగుబడి లేక నష్టాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతులు వారి భూమిని భూసార నాణ్యతను పరీక్ష చేయించుకుని, భూసార ధ్రువీకరణ పత్రాలను పొందాలని, తద్వారా భూమి నాణ్యత తెలుస్తుందని, ఆ భూమికి కావాల్సిన ఎరువులను అవసరం మేరకు వినియోగించి తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడి పొందాలని ఆయన తెలిపారు. రైతు భూమి మట్టిని తీసుకుని ఆఫీస్కేలో గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేసి భూసార ధృవీకరణ పత్రాన్ని పొందాలని,వాటిలో వచ్చే ఫలితాల మేరకు, ఆ భూమిలో ఏ పంట వేయాలి, ఆ భూమి ఏ పంటకు అనువైనదో తెలుసుకొని ఆ దిశగా పంటలను వేయాలని ఆయన రైతులకు తెలిపారు. రైతులు భూమిలో ఒకే పంటను కాక పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని ఆయన తెలిపారు. క్రిమిసంహారక మందుల ద్వారా పండించిన పంటలను తినడం ద్వారా ప్రజలు అనారోగ్యంకు గురవుతున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రైతులు క్రిమి సంహారక మందులను వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు ముందుకు రావాలని, అందుకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించారని ఆయన అన్నారు. క్రిమిసంహారక మందులతో పండించిన పంట ద్వారా తయారుచేసిన పదార్థాల కంటే సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలో నాణ్యత, రుచి, మంచి పోషక విలువలు ఉన్నాయని ఆయన అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల్లో జీవన ప్రమాణాల్లో మార్పు అనుగుణంగా రైతులు వారి వ్యవసాయ పద్ధతులను మార్చుకుంటూ, తక్కువ పెట్టుబడితో, అధిక దిగుబడి పొంది లాభాలు ఆర్జించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, అధిక లాభాలు పొందిన చందలూరు గ్రామం వాస్తవ్యులు నరేంద్ర మరియు సంతమాగులూరు మండలం అడవి పాలెం గ్రామంకు చెందిన డివి సుబ్బారావు, జీవవైవిద్యం, బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, రసాయనకు పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసే పద్ధతి గురించి వారు వారి అనుభవాన్ని రైతులతో పంచుకున్నారు. రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై బాపట్ల అగ్రికల్చర్ కళాశాల శాస్త్రవేత్తలచే రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నివృతి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రాను రాను ఖర్చు పెరుగుతుందని, రైతులకు దిగుబడి తగ్గి, ఆదాయం తగ్గిపోతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శాస్త్రవేత్తలు తెలిపిన సూచనల మేరకు రైతులు ఎరువులను వాడకుండా, అవగాహన లేకుండా, అధిక మోతాదులో ఎరువులను వాడటం వలన, భూమిలో సారం తగ్గి, పంట దిగుబడి రావటం లేదని ఆయన తెలిపారు. శాస్త్రవేత్తలు సూచించిన మేరకు రైతులు ఎరువులను వాడాలని ఆయన తెలిపారు. పంటల్లో వచ్చే తెగుళ్లు, వ్యాధుల నివారణకు సూచనలు సలహాలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కె. శ్రీనివాసరావు ఫోన్ నెంబర్ 970489648, డాక్టర్ బిందు మాధవి ఫోన్ నెంబర్ 8985622133 లకు ఫోన్ చేసి రైతులు వారి సమస్యలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల కొరకు రైతన్న మీకోసం అనే వినూత్న ఈ కార్యక్రమాన్ని రూపొందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని 5 విధానాల్లో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు పరిపాలనలో విభిన్న సైలిని చూస్తున్నామని, ముఖ్యమంత్రివర్యులు ఎటువంటి ఆడంబరం లేకుండా, ఒక పొలంలో నులక మంచం పై కూర్చుని రాబోవు సీజన్లో రైతులకు ఏం మేలు చేయాలి, రోజువారి వ్యవసాయంలో వచ్చే సమస్యలపై శాస్త్రవేత్తలు సూచనలు అందజేస్తూ పనిచేస్తున్నారని, ఈ దృక్పథంతో జిల్లాలోని ప్రతి అధికారి పనిచేయాలని, ప్రజాపాలన అంటే ప్రజలు దగ్గర ఉండి పనిచేయాలని, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంపై వర్క్ షాప్ లు నిర్వహించుకోవడం చాలా మంచి పరిణామమని ఆయన అన్నారు. జిల్లాలో చాలావరకు వరి పంట పండిస్తున్నారని, బాపట్ల జిల్లాలో డెల్టా భూములు, సాగర్ నీటితో వర్షాధార భూములు ఉన్నాయని, నీటి లభ్యత లేనప్పుడు ఇబ్బంది పడకుండా ఉన్న అవకాశాల మేరకు మనం ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించి అభివృద్ధి చెందిన రైతుల యొక్క విజయ గాధలను ప్రతి మండల నుండి సేకరించి ముఖ్యమంత్రికి అందజేయుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రభుత్వం తరఫున కలెక్టర్ బాపట్ల అనే సోషల్ మీడియా ఛానల్, ఇన్స్టాగ్రామ్‌లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చానల్లో సబ్స్క్రైబ్ చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలు, వాటి ప్రయోజనాలు తెలుసుకొని ముందుకు వెళ్లాలని, మీ సమస్యలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయాలని, వాటికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చందలూరు గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలుసుకున్నారు. వాటిని అధిగమించుటకు చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సుదర్శన్ రాజు, మండల ప్రత్యేక అధికారి అనంతరాజు, మండల రెవెన్యూ అధికారి సింగారావు, ఏవో సుబ్బారెడ్డి, ఎంపీడీవో కే స్వరూపా రాణి, మండల ఉద్యానవన శాఖ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

ప్రకాశం


# మార్కాపురం జిల్లా తెచ్చింది నేనే

మీరేం సాధించారో ప్రజలకు చెప్పండి

నాడు పొదిలి రెవెన్యూ డివిజన్ వచ్చిందంటూ సంబరాలు

మరుసటి రోజే కాకెత్తుకుపోయింది

ఆర్థిక అనుమతులు ఇప్పించకుండా పెద్ద చెరువు పనులు ప్రారంభించారు

ఆర్థిక అనుమతులు ఇప్పించి పనులు ప్రారంభించేలా చేసింది నేనే

ప్రజల మనోభావలను దెబ్బతీయద్దు

పొదిలి కొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం పొదిలిలోనే ఉంటుంది

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

గడిచిన పదేళ్ళలో వైసీపీ నేతలే మర్రిపూడి

వారికి ఛైర్మన్ గిరి అప్పగించారు

తాము అధికారంలో ఉన్నప్పుడు పొదిలి వారికే ఆలయ కమిటీ పదవులు

వెలిగొండ పూర్తి కాకుండా ప్రారంభోత్సవాలు చేసింది మీరు

మరో ఏడాదిలో వెలిగొండను పూర్తి చేసి తీరుతాం

పొదిలికి వైసీపీ నేతలు ఏం చేశారో చెప్పాలి

జిల్లా సాధించడంతో మనందరి బిడ్డల భవిష్యత్ బాగుంటుంది

అభివృద్ధికి సహకరించకపోయినా పర్వాలేదు....

అసత్య ప్రచారాలు చేయవద్దు

నియోజకవర్గానికి అన్యాయం జరిగినపుడు

పరి రక్షణ కమిటీ ఏమైంది

మీడియా సమావేశంలో మార్కాపురం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 3)

మార్కాపురం జిల్లా తెచ్చింది నేనే...దాదాపు 63 రోజుల పాటు పోరాటం చేసినా పట్టించుకోని వైసీపీ పాలకులు నేడు తమ అధినాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాను ప్రకటిస్తే జీర్ణించుకోలేకపోతున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక హైదరాబాద్ రెస్టారెంట్ ఎదురుగా గల పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పొదిలిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేశామంటూ ఆర్భాటంగా సంబరాలు జరుపుకున్నారు. మరుసటి రోజునే రెవిన్యూ డివిజన్ కనిగిరికి తరలిపోయిందన్నారు. అదే విధంగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే మీ నాయకుడు ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత కూడా మీకే దక్కిందని వైసీపీ నేతల పై మండిపడ్డారు. పొదిలి పెద్ద చెరువుకు నీరు తెచ్చేందుకు ఆర్థిక అనుమతులు ఇప్పించకుండా కాంట్రాక్టర్‌ను ఇబ్బంది పెట్టిన చరిత్ర మీదేనన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత పెద్ద చెరువు పనులకు ఆర్థిక అనుమతులు ఇప్పించి కాంట్రాక్టర్‌కు భరోసా కల్పించి పనులు చేపట్టామన్నారు. అసలు వైసీపీ నేతలు నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో బహిరంగంగా చెప్పాలని సవాల్ విసిరారు. ఏ సమస్య లేనట్లుగా నేడు సమస్యలు లేని పొదిలి కొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఇంకెప్పటికైనా పొదిలి కొండ పొదిలి అంతర్భాగమేనన్నారు. తాము అధికారంలో ఉన్న సమయంలో తానే ఆలయ కమిటీలను నియమించి అందులో పొదిలి వారికే ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. అదే విధంగా వైసీపీ పాలనలో మర్రిపూడి వారికి లెటర్లు ఇచ్చిన ఘనత మీదేనన్నారు. పదేళ్ళపాటు మర్రిపూడి వారి కి ఛైర్మన్ పదవులు కట్టబెట్టి నేడు కల్లబొల్లి మాటలు మాట్లాడినా ప్రయోజనం లేదన్నారు. తప్పులు మీరు చేస్తూ మా పై రుద్దాలని చూస్తే సహించేది లేదన్నారు. పొదిలి కొండ అడుగు స్థలం పక్క నియోజకవర్గానికి వెళ్ళినా నా తల తీసి స్వామి వారి పాదాల చెంత పెడతానని శపథం చేశారు. పరిరక్షణ కమిటీ పేరుతో ప్రజలకు అసత్యాలు ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ మారినంత మాత్రాన పొదిలి కొండ ఎక్కడికీ పోదన్నారు. ఈ పరిరక్షణ కమిటీ పొదిలి రెవెన్యూ డివిజన్ పోయినప్పుడు ఏమైందన్నారు. అదే విధంగా పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని వైసీపీ పాలకులు అట్టహాసంగా ప్రారంభించినపుడు ఏమైందన్నారు. అంతే కాకుండా బిసిలు కట్టుకున్న రూ.50 లక్షల విలువైన భవనాన్ని అడ్డంగా, అన్యాయంగా కూలగొట్టినపుడు ఈ పరిరక్షణ కమిటీ ఏం చేసిందని ప్రశ్నించారు. తాను జిల్లాను తేవడం ద్వారా ఈ ప్రాంత ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 23 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న కష్టాలు చూసి జిల్లాను తేవాలనుకున్నా అది సాధించానన్నారు. రాబోయే కాలంలో 5 వేల మంది ఉద్యోగాలిస్తానని, 30 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తామన్నారు. 3 వేల కోట్ల పై చిలుకు పెట్టుబడులు తెస్తానన్నారు. ఈ పాటికే నియోజకవర్గంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ తెచ్చానన్నారు. ఈ విధంగా తాను నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతానికి ప్రత్యేక జిల్లా కావాలని పోరాటం చేసినపుడు ఏమైంది ఈ పరిరక్షణ కమిటీ...ఈ వైసీపీ నేతలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. వెనుకబడిన మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు తమకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు. జిల్లా రావడంతో మన బిడ్డల భవిష్యత్ బంగారుమయం అవుతుందన్నారు. జిల్లా వస్తే నా ఒక్క కుటుంబానికి మాత్రమే మేలు జరగదని జిల్లాలో ఉండే ప్రతి ఒక్క కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు కాని దానిని అడ్డుకునే కుటిల ప్రయత్నాలు చేయడం మానుకోవాలన్నారు. లేదు తమ పద్ధతి ఇలాగా ఉంటుందని మీరు అనుకుంటే ప్రజలే మిమ్మల్ని చీదరించుకుంటారన్నారు. ఏ పనీ పాట లేక ఊరూరా తిరుగుతూ కోటి సంతకాలు సేకరిస్తున్నారన్నారు. కోటి సంతకాలతో ఏ ప్రయోజనం ఉందన్నారు. మీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలను పట్టించుకోకుండా ఇప్పుడు తాము పిపిపి పద్ధతిలో నిర్మాణాలకు వెళుతుంటే వాటిని కూడా అడ్డుకుంటున్నారన్నారు. దీనిని బట్టి చూస్తే వైసీపీ నేతలకు రాష్ట్ర అభివృద్ధి జరగడం ఇష్టం లేదనేది స్పష్టమవుతుందన్నారు. కొంత మంది నేతలు శ్రీశైలం ను మార్కాపురం జిల్లాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. అది జరగని పని అన్నారు. తాను మార్కాపురం జిల్లా తెచ్చేంద మగాడిని మాత్రమే అన్నారు. జిల్లాను తెచ్చాను కాని శ్రీశైలంను మార్కాపురంలో చేర్చలేనన్నారు. ఇంత కంటే మీలో ఎవరైనా మగాళ్ళు ఉంటే శ్రీశైలం ను మార్కాపురం జిల్లాలోకి తీసుకువస్తే తాను స్వాగతిస్తానని చెప్పారు. ఇప్పటి వరకు వైసీపీ నేతలు ప్రజలకు చేసిన మోసాలు చాలు ఇకనైనా ప్రజలకు మేలు చేసే పనులు చేయండని రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. ఈ ప్రాంతానికి తాము ఈ మంచి పని చేశామని



ఒక్కటంటే ఒక్కటైనా చెప్పగలరా అని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం అభివృద్ధి దిశగా పని చేస్తుందో గమనించాలన్నారు. మీడియా సమావేశంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, బెల్లంకొండ శ్రీనివాసరావు, తెలుగుయువత పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బైకు దొంగతనాల కేసులో అన్నదమ్ములు అరెస్టు

రూ.10 లక్షల విలువ చేసే 11 బైకులు స్వాధీనం

మీడియా సమావేసంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిసెంబర్ 3)

బైకులు దొంగతనాలకు పాల్పడుతున్న అన్నదమ్ములను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.10 లక్షల విలువ చేసే 11 బైకులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. పాతచెరువు తండాకు చెందిన మూడవత్ లక్ష్మా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం సిఐ కె అజయ్‌కుమార్ పర్యవేక్షణలో పుల్లలచెరువు ఎస్ఐ ఎల్ సంపత్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి లోతైన దర్యాప్తు చేపట్టారన్నారు. నేరం జరిగిన తీరును విశ్లేషిస్తూ కేసును నిరంతరం పర్యవేక్షిస్తూ నేరస్థలం, పరిసరాల్లో విచారణ జరిపి, సీసీ కెమెరా ఫూటేజ్, సాంకేతిక ఆధారాలు, పలు కోణాల నుండి దర్యాప్తు కొనసాగించారు. ఈ దర్యాప్తు సమయంలో ముద్దాయిల సమాచారాన్ని సేకరించి బుధవారం పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామ శివార్లలో ఉన్న శ్రీ సంతాన వేణుగోపాలస్వామి గుడి వద్ద మధ్యవర్తుల సమక్షంలో ముద్దాయులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలు పల్నాడు జిల్లా వినుకొండ మండలం, గణేష్‌పాలెం గ్రామానికి చెందిన చొప్పరపు వేణు, చొప్పవరపు సన్నీ లుగా గుర్తించామన్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించబడిన మొత్తం 10 మోటార్ సైకిళ్ల కేసుల్లో వీరిని ముద్దాయిలుగా నిర్ధారించి అరెస్ట్ చేశామన్నారు. పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, గణేశ్‌పాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం , ఇతర జల్సాలకు అలవాటు పడడం వల్ల సంపాదన సరిపోకపోవడంతో త్వరగా డబ్బు సంపాదించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో హ్యాండ్ లాక్ పెట్టని మోటార్‌సైకిళ్లను దొంగిలించి అమ్మాలని యత్నించారు. సోషల్ మీడియాలో బైక్‌ను ఎలా స్టార్ట్ చేయాలో వీడియోలు చూసి తమ బైక్ పై ప్రయత్నించి నేర్చుకుని దొంగతనానికి సిద్ధమయ్యారు. వీరి వద్ద నుంచి మొత్తం 11 మోటార్ (తరువాయి 4లో...)

# ప్రతి ఇంటికీ తాగునీరు...

ప్రతీ పంటకు సాగు నీరు లక్ష్యం

గాంధీజీ గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామాల అభివృద్ధిలి

రూ.122 కోట్లతో రహదారులకు మహర్దశ

రోల్ మోడల్‌గా అద్దంకి నియోజకవర్గం

రూ.57 కోట్లతో రక్షిత తాగునీరు పథకం

ముంపు గ్రామాలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు

ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 3)

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి పై మంత్రి గొట్టిపాటి వారితో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు కూడా అదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ కింద రూ.57.50 లక్షలతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించే పనులు ప్రారంభించామని అధికారులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ (తరువాయి 4లో...)

# హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, డిసెంబర్ 3)

హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎంత మాత్రమూ సహించబోనని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. హాస్టళ్లలోని పరిస్థితులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్లపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మద్దిపాడులోని బీసీ, ఎస్సీ బాలుర హాస్టళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా ప్రాంగణాలు మొత్తం కలియతిరిగి తరగతి గదులను, టాయిలెట్లను, ఇతర వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. బీసీ హాస్టల్లో మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్లను తనిఖీ చేసి వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన వేరుశనగ చిక్కీలను వారికి సక్రమంగా వార్డెన్ అందజేయకపోవటంపై తీవ్రంగా కోప్పడ్డారు. వార్డెన్ ను తక్షణమే అక్కడి నుంచి బదిలీ చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతిని ఆదేశించారు. విశాలమైన హాస్టల్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఎస్సీ హాస్టల్ లో స్టడీ అవర్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా అంచనాలు రూపొందించాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ కు చెప్పారు. (తరువాయి 4లో...)

## క్విస్ కళాశాల, ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ కేసీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిమ్స్ సంయుక్త సహకారంతో రక్తదానం చేసిన 70 మంది విద్యార్థులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిమ్స్ బ్లడ్ సెంటర్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని, రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఏర్పాడ్డాయని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా విద్యార్థులకు అవగాహన కల్పించి, రక్తదానం ప్రాధాన్యత వివరించి, స్వచ్ఛందంగా విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేసేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, హెచ్‌డీఎఫ్‌సీ క్లస్టర్ హెడ్స్ శ్రీకాంత్ సుకుబోయిన, రేగుల గిరిబాబు, బీఎం మండవ రాధారాణి, బీవోఎమ్ మల్లికార్జున జాజుల, బ్యాంక్ సిబ్బంది, రిమ్స్ రక్తదాన కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు.

## ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం

### కమిషనర్ వెంకటేశ్వరరావు








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా నగర పాలక సంస్థ పనిచేస్తుందని కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. జల సురక్ష మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకుల శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. 15వ డివిజన్ పరిధిలోని రామ్ నగర్ 9వ లైన్ నందు ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద జరిగిన జల సురక్ష కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరరావు,మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ సూచనలతో జల సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.నగర పాలక పరిధిలోని 22 ఓవర్ హెడ్ ట్యాంక్ లు నందు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.మంచి నీటి కుళాయి కు దరఖాస్తు చేసుకున్న అందరికి తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అమృత్ 2 పథకం ద్వారా రానున్న రోజుల్లో నగర ప్రజలకు ప్రతి రోజు త్రాగునీరు నీరు అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ యేసయ్య, స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ తాగునీరు...





చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

**కోట్లాది రూపాయిలతో బీటీ, సీసీ రోడ్లు....**

అద్దంకి నియోజకవర్గంలోని అన్నీ రహదారులను ఆధునీకరిస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అవసరం అయిన ప్రాంతాల్లో తారు రోడ్లతో పాటు సిమెంట్ రోడ్లను కూడా కొత్తగా వేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి రూ.40.46 కోట్లతో బీటీ రోడ్లను, రూ.47 కోట్లతో సీసీ రోడ్లను వేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రూ.35.93 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. దీనితో పాటు రూ.11.39 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ ఉపయుక్తంగా ఉండేలా 29 కమ్యూనిటీ హాళు నిర్మిస్తున్నామని చెప్పారు. అదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 5468 ఇళ్ల సర్వే పూర్తయ్యిందని, మిగిలిన ఇళ్ల సర్వేను కూడా త్వరలోనే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 20 గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.7.20 కోట్లు మంజూరు అయ్యాయని, నిర్మాణ పనులు కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని, కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

**ముంపు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు...**

అద్దంకి పరిధిలోని ముంపు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. యర్రబాలెం, తమ్మవరం, అనమనమూరు, మనికేశ్వరం, దేనువకొండ, కొటికలపూడి, కుంకుబాడు గ్రామాల వారితో మాట్లాడిన ఆయన వారికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం ముంపు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా ఆపేసిందని ఆయన విమర్శించారు. ముంపు గ్రామాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వహణ, నీటి నిలుపుదల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో లో ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు నివారించడానికి 5 సబ్ స్టేషన్ల నిర్మాణం దశల వారీగా జరుగుతున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ద్వారకానగర్ లో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఒక సబ్ స్టేషన్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు మంత్రి గుర్తు చేశారు. కొత్తగా మరో రెండు సబ్ స్టేషన్లు కూడా అద్దంకి నియోజకవర్గానికి మంజూరు అయినట్లు వెల్లడించారు. తాగునీటి పథకాలు, ఇళ్ల స్థలాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**సోలార్‌తో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు.....**

సోలార్ పథకంతో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీలు అయితే రూ.98 వేలు, ఇతరులు రూ.78 వేలు సబ్సిడీ ద్వారా సోలార్ పథకాన్ని వినియోగించుకోవచ్చని మంత్రి వెల్లడించారు. దీనితో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముందుగా రూ.1.20 కోట్లతో నిర్మించిన యర్రబాలెం – తిమ్మనపాలెం తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం రూ.30 లక్షలతో నిర్మించనున్న దేవాలయ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా ముంపు గ్రామాల ప్రజలతో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

విద్యార్థులలో ప్రమాణాలు పెంచేందుకు టూటర్లను నియమించే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. హాస్టళ్ల వార్డెన్లు కూడా బాధ్యతాయతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి సమగ్ర ఎదుగుదలకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ రెండు హాస్టళ్లలోని విద్యార్థుల సంఖ్య, తాగునీటి సౌకర్యం, వారి ఆరోగ్య స్థితిగతులు, క్రమంగా చేస్తున్న వైద్యపరీక్షలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు ఉన్నారు.











# బైకు దొంగతనాల కేసులో అన్నదమ్ములు అరెస్టు

సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. వివిధ పోలీస్ స్టేషన్‌లైన పుల్లలచెరువు, యర్రగొండపాలెం (2), దొనకొండ, మార్కాపురం రూరల్, పాత గుంటూరు, పిడుగురాళ్లలో మద్యం షాప్ వద్ద, కారంపూడి గ్రామం రెస్టారెంట్ వద్ద, నాగార్జునసాగర్ లాడ్జ్ ముందర, నాగార్జునసాగర్ స్నానాల ఘాట్ వద్ద, తెలంగాణ హాలియా బస్టాండ్ వద్ద మొత్తంగా పలుచోట్ల దొంగిలించబడిన 11 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, పుల్లలచెరువు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్, సిబ్బంది రమేష్, అరుణ్ కుమార్, వీరాంజనేయులు, ఎం వేణు, కాశీ బాబు, సత్యనారాయణలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 3)**

రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో రైతన్న – మీకోసం వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం వ్యవసాయ, అనుబంధ శాఖలలో అమలులో ఉన్న అన్ని పథకాల గురించి ఆయన రైతులకు వివరించారు. అదే విధంగా ఒకే పంటను సాగు చెయ్యకుండా పంట మార్పిడి ద్వారా ఆదాయన్ని ఇచ్చే పంటను కూడా రైతులు ఎన్నుకోవాలని కూడా ఆయన రైతులకు వివరించారు. రైతులకు కావలసిన పనిముట్లు, ఎరువులు సరఫరా గురించి తెలియజేశారు. అలాగే రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరిస్తూ సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి కనబరిచి సాగు చేయాలని రైతులను కోరారు. రైతుల వద్ద ఏ యంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి, ఇంకా వారికి అవసరమైన యంత్ర పరికరాలు ఏమేర అవసర పడతాయో కూడా ఆయన రైతులను అడిగి తెలుకున్నారు. అదే విధంగా రైతులకు అవసరమయిన కంది, మిరప వంటి పంటలను ప్రాసెస్ చేసి కంది పప్పు, కారం పొడి లాంటివి స్వయంగా తయారు చేసి మార్కెట్ చేసిన యెడల రైతులకు అధిక లాభాలు పొందవచ్చునని, అందుకు సంబందించిన మినీ మిల్స్ ను కూడా ప్రభుత్వం ద్వారా రాయితీ పై అందజేస్తారన్నారు. వాటిని ఉపయోచించుకుని అదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలులో ఉన్న అన్ని రకాల స్కీములు గురించి కంది, వరి పంటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలియజేశారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వేణు మాట్లాడుతూ ఆ శాఖలో ఉన్నటువంటి అన్ని రకాల పథకాలు, మందుల గురించి తెలియజేశారు. దర్శి కెవికె శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్య చరణ అమలు చేస్తున్నారని తెలియజేశారు. దీనిలో భాగంగా నీటి భద్రత రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారని తెలియజేశారు. డిమాండ్ పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఉద్యానవన అధికారి పొదిలి ధనలక్ష్మి మాట్లాడుతూ డ్రిప్ 90% సబ్సిడీలో ఇస్తున్నామని, హార్టికల్చర్‌కు సంబంధించిన అన్ని రకాల పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, శివాలయం కమిటీ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, తెలుగుయువత పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, ఇతర నాయకులు, గ్రామ వ్యవసాయ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల, విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**మెప్మా సౌజన్యంతో విభిన్న ప్రతిభావంతులకు రుణ సౌకర్యాలలో పెద్ద పీట**

**మహిళలకు, విభిన్న ప్రతిభవంతులకు మెప్మా చేయూతగా ఉంటుందన్న జిల్లా పీ డీ పి శ్రీహరి**



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 3)**

దివ్యాంగుల మరియు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ప్రకాశం జిల్లా చీమకుర్తి మెప్మా కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీహరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దివ్యాంగులను, విభిన్న ప్రతిభావంతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మెప్మా అన్ని విధాలుగా తోడ్పడుతుందని, వారికి రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు సహాయపడుతుందని, అంగవైకల్యం వారికి అడ్డు రాదని, ఈ రుణ సదుపాయాన్ని వినియోగించి ఆర్థికంగా ముందుకు వెళ్తారని, దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా కుటుంబ సభ్యుల కు వారే అండగా నిలబడే విధంగా మెప్మా కృషి చేస్తుందని, రుణాల మంజూరు విషయంలో దివ్యాంగులకు మొదటి స్థానం కల్పిస్తామని తెలియజేశారు. ఎనిమిది సంఘాలకు కలిపి 38 లక్షల 60 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన చీమకుర్తి మెప్మా ఇన్చార్జి సీఎం ఎం సిహెచ్. రూప లక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇన్చార్జి రూపాలక్ష్మీ మాట్లాడుతూ మొత్తం పట్టణంలో 8 దివ్యాంగుల సంఘాలకు గాను, 38 లక్షల అరవై వేల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత మందికి రుణాలు మంజూరు చేయడంలో కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు మాట్లాడుతూ 1995 వ సంవత్సరంలో మహిళల సాధికారతను పెంచే విధంగా, మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వసక్తి పై నిలబడే విధంగా సంఘాలుగా ఏర్పడి రుణాలు తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టిన ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరిన్ని మంచి పథకాలతో ముందుకు వస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని తెలియజేశారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి, వారికి దుస్తులు, పండ్ల పంపిణీ చేసి, పలువురు విభిన్న ప్రతిభావంతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, చీమకుర్తి సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, రావిపాటి రాంబాబు, సిద్ధ సుధాకర్, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ గోరంట్ల అంజని, అవనిగడ్డ శేషయ్య, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, ముత్యాల సురేష్, డ్వాక్రా మహిళలు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







# 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకావిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, డిసెంబర్ 3)**

స్థానిక యుటిఎఫ్ ఆఫీస్‌లో మండల అధ్యక్షులు మొర్రి పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎన్. అశ్విని కుమార్, పి. నాగభూషణ్ రెడ్డిలు హాజరై ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన మోడల్ టెస్ట్ పేపర్లు-2026 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 అశ్వని కుమార్ మాట్లాడుతూ మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకం 10.వ తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుందని, అత్యధిక మార్కులు స్కోర్ చేయడానికి సహకరిస్తుందన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని ప్రభుత్వం నిర్దేశించిన బ్లూ ప్రింట్ ఆధారంగా విషయ నిపుణులు చేత తయారు చేయించారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ 10.వ తరగతి విద్యార్థులకు సహకరిస్తున్నామన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఈ పుస్తకం 10.వ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గించి ఉపయుప్తంగా ఉంటుందన్నారు.ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పుస్తకం స్థానిక యూ.టీ.ఎఫ్ ఆఫీసులో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సుబ్బరాయుడు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఉపాధ్యక్షులు ఖాదర్, నాయకులు సంఘ జయ చంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, పోలయ్య, ఆవుల రాజు, రంగారెడ్డి, సగీర్, రంగనాయకులు, హకీం, సలాం, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# హింసను అరికట్టడంలో చిత్తశుద్ధి లోపించిన పాలకులు

**ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విమర్శ**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

సమాజంలో రోజు రోజుకి మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. నవంబర్ 25 న అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న హింసా వ్యతిరేక ప్రచారోద్యమం లో భాగంగా స్థానిక గాంధీనగర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస ఒక సాధారణ అంశంగా రూపు దాల్చడం ఆందోళనకరమని అన్నారు. పుట్టుక నుండి మరణం వరకు అన్ని దశల్లోనూ స్త్రీలపై హింస హద్దులు దాటిపోతున్నదని అన్నారు. మహిళలు ఇంటా, బయట ఎక్కడో ఒకచోట ఏదో ఒక రకమైన హింసకు, అకృత్యాలకు, అవమానాలకు, తీవ్రదూషణలకు, హత్యలకు గురవుతూనే ఉన్నారని అన్నారు. లైంగికత ఆధారంగా జరుగుతున్న హింసను అరికట్టేందుకు, సమాజంలో అవగాహన, చైతన్యం కల్పించేందుకు నవంబర్ 25ను ఐక్యరాజ్యసమితి స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీలపై జరుగుతున్న హింసా వ్యతిరేక దినంగా ప్రకటించిందని తెలిపారు. మహిళల హక్కులన్నీ మానవ హక్కులేనని ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 10వ తేదీనీ మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించిందని తెలిపారు. ఈ పక్షం రోజులు ప్రపంచవ్యాప్తంగా హింసకు వ్యతిరేకంగా కుటుంబాలు, ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలని జరుగుతున్నటువంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని వివిధ కాలనీలలో, విద్యా సంస్థల్లోనూ ఈ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐద్వా జిల్లా నాయకులు బి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చిన్నారులు పై జరుగుతున్న హింస అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మహిళలపై హింసకు కారణమవుతున్న మద్యం మత్తు పదార్థాలను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలంలో మహిళల పై డిజిటల్ హింస పెరిగిందని, మహిళలను ట్రోలింగ్ చేయడం అరికట్టడం కోసం అందరం చేయి చేయి కలిపి ఏకమవుదాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నగర అధ్యక్షురాలు బి గోవిందమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్ళు యస్ కె నాగూర్ బి, కె రాజేశ్వరి, యస్ డి అమీరు న్నీస్సా, కె కోమలి, లక్ష్మి, టి.బాలమ్మ, రమణమ్మ , కోటేశ్వరమ్మ,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ పి రాజబాబు**









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

ఒంగోలు, జిల్లాలో విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైనఅన్ని సౌకర్యాలను కల్పిస్తా మని ఆయన చెప్పారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల్లో విభిన్న ప్రతిభావంతు లకు ప్రభుత్వం నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు పదోన్నతులు కల్పిస్తా మని ఆయన చెప్పారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతు ల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభావంతు లకు నెలకు 6వేల రూపాయలు పెన్షన్లు ప్రభుత్వం అంది స్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో విభిన్న ప్రతిభా వంతుల కోసం సమగ్ర సంక్షేమ హాస్టల్ ను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక లు తయారు చేయాల నిఅధికారులను ఆదేశించామని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభా వంతులు ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. విభిన్న ప్రతిభా వంతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించ డానికి కలెక్టరేట్ లో ఒక లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. అలాగే వివిధ రకాల పనుల కోసం వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకమైన మరుగు దొడ్లు నిర్మిస్తామని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభా వంతుల కోసం స్వచ్ఛంద సంస్థలు బాగాపని చేస్తు న్నాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతుల స్వయం సహాయక సంఘాల నుబలోపేతం చేయడానికి వారిఆర్థిక అభివృద్ధి కోసం కృప స్వచ్ఛంద సంస్థతో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డైరెక్టర్ ఎంఓయు కుదుర్చు కున్నారు.అనంతరం విభిన్న ప్రతిభా వంతులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్, గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, లోక్ ఆదాలత్ జడ్జి ఎస్‌కె ఇబ్రహీం షరీఫ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అధికారి సువార్త, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి

**67 మంది లబ్ధిదారులకు**

**రూ.38.94 లక్షల చెక్కులు పంపిణీ**

**"వైద్య ఆపదలో సీఎం రిలీఫ్ ఫండ్ట్ ఆశ్రయం" జీవీ**

**ప్రతి అర్హుడి ఇంటికీ చికిత్స చేర్పించడమే మా లక్ష్యం**

**చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 3)**

వినుకొండ పట్టణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గంలోని పేద, అర్హులైన లబ్ధిదారులకు వైద్యసాయం చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పంపిణీ చేశారు. మొత్తం 67 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షలు 94 వేల విలువైన చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. సీఎం సహాయ నిధి అంటే కేవలం ఒక పథకం కాదు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రాణదాయక సాయం. వైద్య ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఇది అండగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు. చికిత్స కోసం రూపాయి కూడా లేని పరిస్థితిలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రాణసంకట స్థితి నుండి బయటపడేలా చేస్తోంది. ఈ నిధులు మిమ్మల్ని తిరిగి నిలబెడతాయి. ఇప్పటివరకు 1254 లబ్ధిదారులకి వినుకొండ నియోజకవర్గంలో సీఎం సహాయనిది అందించారు. మొత్తం విడుదలైన సాయం రూ.8 కోట్లు 56 లక్షలు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఎవరికైనా వైద్య ఆపద ఎదురైతే, ప్రభుత్వం వారి వెన్నంటే ఉంటుంది. నిధుల కోసం ఎక్కడా తిరగకుండా, సరైన డాక్యుమెంట్లు ఉంటే సాయం చాలా త్వరగా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శంకర్‌రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## చౌడమ్మ తల్లి దేవస్థానం స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి

ఆ కట్టడాలను తొలగించండి

వెలిగండ్ల ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

ఏపార్టీ వస్తే ఆ అధికార పార్టీ కొమ్ముకాస్తూ యదేచ్ఛగా భూములను ఆక్రమిస్తున్న డీలర్ ఆకుల రాజ్ కుమార్ నాయుడు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 3)

మండలంలో స్థానిక బస్సు షెల్టర్ కాడ ఉన్న చౌడమ్మ తల్లి దేవ స్థానం ఉన్నది ఆ దేవస్థానం చుట్టూరు గతంలో ఎద్దులు ఎడ్ల బండ్లను గ్రామ ప్రజలు దేవస్థానం చుట్టూరు తిరుగుతుండే స్థలాన్ని ప్రక్కన ఇల్లు ఉన్న ఆకుల రాజేందర్ కుమారులు ఆకుల రవి ఆకుల ప్రతాప్ యధేచ్ఛగా ఆక్రమించి ఆ స్థలాన్ని ఫోన్ సెల్ షాప్ గా నిర్మించటం మాకు ఏమీ అనరులే అని మా బాబాయ్ ఆకుల రాజ్ కుమార్ నాయుడు ఆకుల శీను ఒకరు డీలర్, ఒకరు విలేకరు కనుక వాళ్ళ ఇష్టం రాజ్యంగా వెలిగండ్ల నడిబొట్టునున్న దేవస్థానాన్ని ఆక్రమించటం హేయమైన చర్య అని ఈరోజు గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది అదేవిధంగా పశువుల బీడు గేజింగ్ పోరంబోకు స్థలాన్ని దాదాపు తన కుటుంబ సభ్యులకు 60 ఎకరాల పాస్ బుక్కులు తయారు చేపించుకొని ఆక్రమించటం అతని ఆగడాలను అరికట్టే నాధుడే లేడని స్థానిక తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. వీటి పై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక తాసిల్దార్ వారికి హామీ ఇచ్చారు.

## రైతన్న మీ కోసం లైవ్ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 3)

మండలంలో కరేడు రైతు సేవా కేంద్రం నందు రాష్ట్ర ముఖ్య మంత్రి వారు పాల్గొన్నా రైతున్నా మీ కోసం ప్రజా వేదిక లైవ్ కార్యక్రమంను బుధవారం గ్రామ రైతులకు విక్షించింపచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. విజయ కుమార్ పాల్గొన్నారు. రైతున్నా మీ కోసం యొక్క 5 ముఖ్యఉదేశ్యాలు గురించి వివరించడం జరిగింది. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు, గ్రామ రైతుల నుండి సలహాలు, రైతులకు అవసరం అయినా వాటి గురించి తెలుకోవడం జరిగింది. దీనిద్వారా విలేజ్ యాక్షన్ ప్లాన్ 2025-26 రబీ, రాబోయే 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్‌ల ప్లాన్ గ్రామ రైతులతో మాట్లాడి తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోం గార్డ్స్ బిల్లు, సివిల్ డిఫెన్సు ఆక్ట్ సవరణ వెంటనే చేయాలి

### ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూలు 377 క్రింద మోడల్ హోం గార్డ్స్ బిల్లు 1965, సివిల్ డిఫెన్సు ఆక్ట్, రూల్స్ పునః సమీక్ష గురించి పార్లమెంటులో ప్రశ్నించారు. దేశంలో హోం గార్డ్స్, సివిల్, డిఫెన్సు ఉద్యోగులు, సంస్థలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నవని, ఆకస్మిక ఆపద కాలాలలోను దేశ అంతర్గత భద్రతలోను, సంఘ భద్రతలోను, అత్యవసర పరిస్థితులలోను వీరి ప్రాధాన్యత అధికమని తెలిపారు. ప్రస్తుతం వున్న చట్ట బద్ధమైన బిల్లు బాగా పాతబడినదై, సవరించవలసిన ఆవశ్యకత ఉన్నందున, సవరణ ఆలస్యమైతే సంబందిత సిబ్బంది, సంస్థల పై ప్రభావం చూపుతుందన్నారు. కనుక సిబ్బంది, సంస్థలు సమర్ధవంతంగా పనిచేయుటకు వారితో సంప్రదింపులు జరిపి, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం ఉండే విధంగా, ప్రస్తుతం సవరణ, పునర్విమర్శలో వున్న ఈ బిల్లు యడల ప్రత్యేక దృష్టి సారించి దానిని సవరించి, త్వరితగతిన పూర్తి చేసి, చట్టబద్ధత కల్పించాలని ఆయన కోరారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజ

**బైక్ ర్యాలీతో మార్కెట్ యార్డ్ కు చేరుకున్న కొలిశెట్టి నాగరాజ బృందం**









(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 3)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందే ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటు పడతామని ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో అన్ని శాఖలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కనమర్లపూటి శ్రీరామచంద్ర వరప్రసాద్,మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య,టిడిపి సీనియర్ నాయకులు సింగంపల్లి శివయ్య స్వామి, భూపాలం నాగరాజారావు తో పాటు పలువురు నాయకులు అన్నారు, బుధవారం ఆర్యవైశ్య ప్రముఖులు సేవా తత్వరుడు, నిరాడంబరుడు కొలిశెట్టి నాగరాజ గత ఆరు సంవత్సరాలుగా అమ్మవారి సేవలో సెక్రటరీగా ఉంటూ అమ్మవారి శాల అభివృద్ధికి వారు ఎంతగానో కృషి చేశారు, దానధర్మాలకు ప్రతికగా అనేకమంది ఆదరణ కోల్పోయిన వారికి వారి వంతు సహాయ సహకారాలు అందించడంలో వారు ఎనలేని కృషి చేశారు ఆర్యవైశ్యుల ఆదర అభిమానాలు పొందిన జ్యోతి దాల్విన్ పార్ట్నర్ కొలిశెట్టి నాగరాజా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం మహోత్సవం పదవి అలంకరణ కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, ముందుగా కొలిశెట్టి నాగరాజ స్వగృహం వద్ద పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులకు ప్రముఖులకు నాయకులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. అనంతరం వారు బంధుమిత్రులు తో సహా పలువురు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజా సతీమణి సుధ రాణి దంపతులను పలువురు ప్రముఖులు నాయకులు వారి బంధుమిత్రులు పట్టు శాలవా గజమాలలు పూల బుకేలతో వారిని సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని వారికి ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు, అనంతరం అక్కడ నుండి బైక్ ర్యాలీతో భారీ స్థాయిగా వారి మాజీ కమిటీ సభ్యులు మరియు పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు ఆర్యవైశ్యులు అందరితో కలిసి ఆర్ఆర్ కళ్యాణమండపం వద్దకు చేరుకున్నారు, పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజా కు పట్టణంలోని వైశ్యులందరూ అట్టహాసంగా శాలవాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడుతూ ఈ పదవిలో రైతుల అభివృద్ధికి పాటుపడాలని పలువురు ఆకాంక్షించారు, ఈ సందర్భంగా కొలిశెట్టి నాగరాజు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి విశేష సంఖ్యలో వైశ్యులందరూ తరలివచ్చి ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొని తమ కుటుంబ సభ్యులను స్టేజి పైన శాలువాలతో సత్కరించి ఆశీర్వదించి తమకు అభినందనలు తెలియజేయడం సంతోష్కర్మన్నారు. ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, వెంకట గణేష్ ట్రేడర్స్ యజమాని తులసి నాగరాజా, తోటం శెట్టి శేషగిరిరావు చిన్ని నాగేంద్ర నూనె రెడ్డయ్య, ఆర్యవైశ్య వర్తక సంగం మాజీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ మాజీ సెక్రటరీలు సకల సురేష్ బాబు వైభవ్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్లు మునగా చలమయ్య దర్శి వెంకటేశ్వర్లు సముద్రాల పుల్లయ్య పబ్బతి సత్యనారాయణ, చక్ర పాణి, మెంటా నాగేంద్ర తోపాటు కొలిశెట్టి సత్యనారాయణ, శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్ట్నర్ పత్తి రాజా గారి పబ్బతి హజరత్,చిందుకూరి సుధాకర్, మెంటా ప్రసాద్, లకిడి విజయభాస్కర్, వంకెల సుధాకర్, సూరె వెంకటసుబ్బయ్య, మోహన్, మదళ్ల పల్లె వాసు సత్యం, దర్శి సుబ్బరాజా యాదళ్ల కృష్ణమూర్తి, జొన్నలగడ్డ సుధాకర్, మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణమూర్తి, సకల గోవింద స్వామి, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతన్న మీకోసం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 3)

మండలంలో అన్ని రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారం రిలే చూపించారు. అనంతరం చెన్నుపాడు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి వి రాము మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరంలో రైతులను రాజుగా చేసేందుకు ఐదు అంశాల మీద నేటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్ వుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుండి మద్దతి, పాడి రైతులకు ఉద్యాన వన పంటలు అండగా కార్యచరణ రూపొందించాలని అన్ని రైతు సేవా కేంద్రంలో గ్రామాల వారీగా పంటల వారీగా తలసరి ఆదాయం పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి జే శివరామకృష్ణ, సహాయకులు టీవీ నారాయణ, షేక్ మస్తాన్, ప్రకృతి వ్యవసాయ అధికారి మందాకిని, నీటి సంఘం నాయకులు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల నాయకులు మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, వెంకట్రావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, డిసెంబర్ 3)

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ' రైతన్నా – మీకోసం ' కార్యక్రమంలో భాగంగా బుధవారం మద్దిపాడు మండలం దొడ్డవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట ఉత్పత్తులకు అవసరమైన గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు సాగులో నూతన పరిజ్ఞానాన్ని రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వినూత్న విధానాలతో రాబడి పెంచుకునేలా రైతులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఆయా విషయాలపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగులో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. భూమి రకం, వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వారు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. రైతులు, వ్యవసాయ అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే ఈ రంగం మరింత అభివృద్ధి వైపు సాగుతుందని కలెక్టర్ చెప్పారు. అందుకే స్థానిక వనరులను సమర్థంగా రైతులు వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ముందుగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని వీరంతా వీక్షించారు.

# శ్రీగిరిలో పూర్తయిన ఆలయ శుద్ధి కార్యక్రమం

**గురువారం ఉదయం 7 గంటల నుండి శ్రీవారి దర్శనానికి భక్తులకు అనుమతి**

**శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 3)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరు మంజనం (ఆలయ శుద్ధి) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయంతో పాటు గర్భ గుడిని బాహ్య పరిసరాలను వస్తు సామాగ్రిని పాత్రలను దేవతామూర్తులను శుభ్రం చేశారు, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మ కర్తల మండలి ప్రతినిధులు పర్యవేక్షించారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి భక్తులను యధావిధిగా శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు.



# రైతు విజయాలే కూటమి ప్రభుత్వ విజయాలు, విధానం

## రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే చంద్రబాబు లక్ష్యం
## బెంగళూరు నుంచి టూరిస్ట్ రాజకీయాలు చేస్తున్న జగన్
## తప్పు చేయబట్టే కేసులు ముందు సాగకుండా మోకాలడ్డు
## రైతన్నా.. మీకోసం గ్రామసభలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 3)**

రాష్ట్రంలో రైతు విజయాలే కూటమి ప్రభుత్వం విజయాలు, విధానం అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. రైతుల విషయంలో చంద్రబాబు, జగన్ మధ్య తేడా గత ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి జరిగిన అన్యాయం, ఇప్పుడు లభిస్తున్న అండదం డలే అందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు రైతుల్ని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని తపిస్తుంటే జగన్ బెంగళూరు నుంచి వచ్చి పోతూ టూరిస్ట్ రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఈపూరు మండలం గోపువారిపాలెంలో నిర్వహించిన రైతన్నా సేవా కార్యక్రమంలో చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వ్యవసాయా న్ని లభసాటిగా మార్చడంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం మీడి యాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ రైతు బిడ్డ చంద్రబాబు మట్టివాసన తెలిసిన వ్యక్తిగా అన్నదాతల కోసం అనుక్షణం శ్రమిస్తున్నారన్నారు. వారి ఆర్థిక ప్రగతి, సంతోషంగా ఉండేందుకు అన్నివిధాల చర్యలు చేపడుతున్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌పై 90%రాయితీ, ఉద్యాన, కూరగాయల పంటల పందిళ్లకు ఎకరాకు రూ. లక్ష సాయం, సకాలంలో విత్తనాలు, ఎరువులు, లోన్లు, డ్రోన్లు, గిట్టుబా టు ధరలు అన్నీ తమ చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. ధాన్యం కొన్న 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పూర్తి విరుద్ధమైన పరిస్థితులు ఉండే వని రైతులకు డబ్బులు, పథకాలు ఇవ్వకపోగా అక్రమకేసులు పెట్టి వేధించారన్నారు. అవినీతి, అరాచకం, దోపిడీ తప్ప వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయానికి చేసిందేం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి అన్యాయాల్ని ప్రశ్నించిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టినా నేడు కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారని, అంతకు ముందే ప్రజాకోర్టులో గెలిచి 94శాతం సీట్లతో సీఎ ం అయ్యారన్నారు. కానీ జగన్ మాత్రం లక్ష కోట్ల అవినీతి కేసులో కోర్టుకు హాజరు కాకుండా, కేసులు ముందుకు సాగనీయకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ పార్ట్ టామ్ రాజకీయాలతో రాష్ట్రంలో ప్రతిపక్షం పాత్ర కూడా తామే పోషించాల్సి వస్తోందని, అలాంటి ఎమ్మెల్యే ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అగ్రికల్చర్, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .







# ప్రయివేట్ పాఠశాల బస్సులు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 3)**

ప్రయివేట్ పాఠశాలల బస్సులు నిబంధనను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని మాచర్ల వెహికల్ ఇన్స్పెక్టర్ శేషరెడ్డి అన్నారు. కారంపూడి మండలంలోని ప్రైవేట్ పాఠశాల బస్సులను బుధవారం మాచర్ల వెహికల్ ఇన్స్పెక్టర్ శేషరెడ్డి తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్సుల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. ఫిట్నెస్ లేని బస్సుల్లో విద్యార్థులను చేరవేస్తున్నారనే ముందస్తు సమాచారంతో జిల్లా ఆర్టీవో అధికారి ఆధ్వర్యంలో తనిఖీలు జరిపారు. 20 పైగా పాఠశాలల బస్సులను ఆపి తనిఖీ చేశారు. అనంతరం బస్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రమాద సమయంలో ఎమర్జెన్సీ డోర్ ఓపెన్ అయ్యేవిధంగా చూసుకోవాలని అన్నారు. అలాగే హేమర్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్కటి తగ్గిన కేసులు తప్పవన్నారు. కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలు ప్రతి వారం కొనసాగుతాయని అన్నారు. కాబట్టి ప్రవేట్ పాఠశాల యాజమాన్యం తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిసెంబర్ 3)**

మండలంలోని గోపవరపు వారి పల్లి భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పీసీపల్లి మండలం గోపవరపు వారి పల్లి భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో భవితా కేంద్రం ఐ ఆర్ పి నాగేశ్వరరావు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో పెద్ద అలవలపాడు మహమ్మదాపురం ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు గల హక్కులు ప్రభుత్వ సదుపాయాలను గురించి వివరించారు. పీసీపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీలు సౌకర్యాల గురించి వివరించారు. ఎంఈఓ సంజీవి భవిత సెంటర్ నందు ప్రభుత్వం కల్పిస్తున్న ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ వంటి సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థుల ఉన్నతి కోసం తల్లిదండ్రులు



ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. అలాగే విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించినారు. సమావేశానికి ఐఆర్పి నాగేశ్వరరావు, స్పెషల్ ఎడ్యుకేటర్స్ అయిన శ్రీహరి బాబు, విజయలక్ష్మి, జడ్పీహెచ్ఎస్ బీసీ పల్లి హెచ్ఎం సుబ్బరామయ్య, కేజీబీవీ ఎస్ఓ సుజాత, మండల విద్యాశాఖ అధికారులు సంజీవి, శ్రీనివాసులు, పడమటిపల్లి ఎంపీపీ ఎస్‌హెచ్ శ్రీనివాసచారి హాజరయ్యారు.



# చాయ్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 3)**

కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన చాయ్ బంక్‌ను బుధవారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మద్దిపాడు విద్యార్థికి డిఈఓ అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22, 23, 24 తేదీలలో తిరుపతి జిల్లా చంద్రగిరి లో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మద్దిపాడు విద్యార్థి, కె సిరివల్లి ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని, వీరు త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని స్కూల్, పీడీ కె వనజ తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణిని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్, ఏపీసీ డి అనిల్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ ఎంపిక పట్ల స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి మాల్యాద్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పీడీలు కె వనజ, జి సౌజన్య, స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, టి రవికుమార్‌లు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు బి మాల్యాద్రి ఓ ప్రకటనలో తెలిపారు.

## 6న జరిగే అంబేద్కర్ వర్ధంతి సభకు తరలి రండి

**సుజన్ మాదిగ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)**

భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభ ఈ నెల 6న ఒంగోలులోని ఎన్జీవో భవనంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, ఈ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. బుధవారం ఒంగోలులో ఎం.ఎస్.పి ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిసభను పురస్కరించుకొని, రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రం లో ప్రజాసేవలో విశిష్ట సేవలు అందజేసిన వారికి “సామాజిక పరివర్తన” అవార్డులను కూడా అందజేయబడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్. కే.ఎస్. జవహర్, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు,రాష్ట్రలిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, రాష్ట్ర మాదిగ సంక్షేమ, ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర మాల సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్, రాష్ట్ర టూరిజం అండ్ డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు లతో పాటుగా జిల్లా అధికారులు,అనధికారులు వివిధ ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. వర్ధంతి కార్యక్రమంలో సామాజిక పరివర్తన అవార్డులతో పాటుగా పేద మహిళలు, వితంతువులకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్ మాదిగ, బండారు సురేష్ పొగడ్త నారాయణ, అప్పారావు, కవల కోటి, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత మెగాపేరెంట్, టీచర్స్ మీటింగ్‌కు అందరూ ఆహ్వానితులే

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 3)**

రాష్ట్ర విద్యాశాఖ, సమగ్ర శిక్షణ వారి ఆదేశాల మేరకు మూడవ విడత మెగా పేరెంట్, టీచర్స్ సమావేశం మండల కేంద్రమైన తర్లు పాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తో జ్ సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమంనిర్వహించటంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినీవిద్యార్థులతల్లిదండ్రులు, విద్యా దాతలు, గ్రామ పెద్దలు, విద్యాఅభిమానులు,శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులే న ని ఆయనతెలియచేశారు. ధ్యాహ్నం 12,45 నిమిషాలకు డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనపథకంలోఅందరూ పాల్గొనాలన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాభివృద్ధినివేదికలోభాగంగా విద్యసంపూర్ణప్రగతికార్డు, విద్యావిషయకవిజయాలు, క్రమశిక్షణ, అభివృద్ధి సాధన పై చర్చ , సబ్జెక్టు పరంగా ఉపాధ్యాయులతో పరస్పరఅవగాహన ,ప్రభుత్వపథకాలపైచర్చించడం జరుగుతుం దన్నారు. మన ఊపిరి,మనజీవితం, మనభవిష్యత్తుకు మూలాధారాలైనమన బిడ్డలేకనుకఇలాంటికార్యక్రమాల్లో ప్రతిఒక్కరూఎన్నిపనులున్నాపనులుఉన్నప్పటికీఈకార్యక్రమంలోపా ల్గొనితమ అమూల్యమైన సలహాలు, సూచనలిచ్చి విద్యాభివృద్ధికి పాఠశాల ఔన్నత్యానికి తోడ్పడాలని పాఠశాల ప్రధానోపాధ్యయులు ముత్తోజ్ సుధాకర్ తెలిపారు.

## నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 3)

పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో డీఆర్‌డీఏ- వెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు డిపార్ట్మెంట్ పరిధిలో అందించే వడ్డీ లేని రుణాలను అందజేసి వారి అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు తెలిసేలా అవగాహనా కార్యక్రమాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీఏ పీడీ టి నారాయణ, వెలుగు, డ్వాక్రా అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, వీవోఏలు పాల్గొన్నారు.

## త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం గిరిప్రదక్షిణ

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 3)

ఈ నెల 4వ తేదీ గురువారం విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పౌర్ణమి ను పురస్కరించుకొని మన త్రిపురాంతకంలోని ప్రముఖ శైవ క్షేత్రము అయిన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం కొండను కుమారగిరి (స్కంద గిరి) లేదా అరుణగిరి అని పిలుస్తారు. ప్రపంచంలో శ్రీ చక్రంపై నిర్మించిన ఏకైక శివాలయం అయినటువంటి మహిమాన్విత క్షేత్రమునకు గిరిప్రదక్షిణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమం గుడి తూర్పు వైపున గల మెట్ల దగ్గర నుంచి కార్యక్రమం ఉదయం 8:01 గంటల నుంచి ప్రారంభమగును. కావున భక్త మహాశయులందరూ సాంప్రదాయమైన దుస్తులు ధరించి ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు. ఈ గిరి ప్రదక్షిణ అరుణాచలంలో మూడుసార్లు చేస్తే ఎంత ఫలితమో ఈ స్కందగిరికి ఒకసారి చేస్తే అంత ఫలితం దక్కును. ఎందుకనగా అరుణాచల శివ, అరుణాచల శివ, అరుణాచల శివ అరుణ శివ అని మంత్రం. అరుణ శివుడే మన త్రిపురాంతకేశ్వరుడు. కావున భక్తులందరూ తప్పక పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు. ప్రతి మాసం పౌర్ణమిని పురస్కరించుకుని గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగుతుందన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ప్రతిభను ఉపయోగించుకోవాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)

విభిన్న ప్రతిభావంతులలో దాగిన ప్రతిభను వెలికి తీసి సమాజానికి వారు సేవలను మరింతగా ఉపయోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఒంగోలు పట్టణంలోని ప్రకాశం భవన్లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం డిసెంబర్ 3 సందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టపరంగా వారికి రావలసిన అవకాశాలను వారు అందిపుచ్చుకునే ఏమైనా న్యాయపరమైన సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను లేదా మండల న్యాయ సేవా అధికార కమిటీలను సంప్రదించాలని అన్నారు గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాల ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోని వికలాంగులకు అవసరమైన రాంపులు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ మ్యాజిస్ట్రేట్ మ్యాజిస్ట్రేట్ రాజాబాబు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగరపాలక కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పని చేసేవారిని ఆశీర్వదించండి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 3)

పని చేసే నాయకులను ప్రజలందరూ ఆశీర్వదించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే పట్టణంలోని అలుగు వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో ప్రత్యేక జిల్లా కోసం 63 రోజుల పాటు ఉద్యమం చేశామని, చివరికి నిరాహార దీక్షలు చేసిన తర్వాత అమరావతికి సైకిల్ యాత్ర ప్రారంభించినప్పుడు పోలీసులు అరెస్టు చేసి హాస్పటల్లో బలవంతంగా ఏక్కించారన్నారు. తదనంతరం ఉద్యమ తీవ్ర రూపం తెలిసిన మన పెద్దాయన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన జన్మదిన సందర్భంగా ఆ రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే మార్కాపురం జిల్లా ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులకు ప్రత్యేక మార్కాపురం జిల్లాతో ఏమి తోచడం లేదని, మార్కాపురం జిల్లా ద్వారా ఏం సాధిస్తారని అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. మార్కాపురం జిల్లాతో ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, వెనుకబడిన జిల్లా ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి అభివృద్ధి సాధిస్తామన్నారు. మార్కాపురం పట్టణం దినదినాభివృద్ధి చెంది ఇటు సీత నాగులవరం గ్రామం దాకా, అటు దేవరాజు గట్టు వరకు, ఒంగోలు రోడ్లు గనుల వరకు, ఇటు హనుమాన్ కుంట వరకు మార్కాపురం విస్తరిస్తుందన్నారు. తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామని, చివరకు రైతుల భూములు కూడా రెండు మూడు రెట్లు పెరుగుతాయన్నారు. భవిష్యత్తులో అనేక పరిశ్రమలు, మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతానికి ఏది తెచ్చిన తానే సాధించానని, వెలుగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్ అయినా, మార్కాపురం జిల్లా అయిన, మార్కాపురం జిల్లా ఆసుపత్రి అయిన, త్వరలోనే మార్కాపురంకు ఒక మిర్చి యార్డు సాధిస్తానని అన్నారు. ఏ వైసీపీ నాయకుడైన ఇంతవరకు మార్కాపురంకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. మొన్న వచ్చిన మొంథా తుఫాన్ అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎక్కడికి పోయారన్నారు. మేము, ప్రజా ప్రతినిధులు, అధికారులు కష్టించి పనిచేసి నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూసామని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులు మాత్రం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారనే నెపంతో కోటి సంతకాలు అంటూ రోడ్ల పై పడి ప్రతి ఊర్లో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి డప్పు కొట్టించుకుంటున్నారన్నారు. దీనివల్ల ప్రజలకు ఏ ఉపయోగమో తమకు తెలవటం లేదని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇచ్చినందుకు కృతజ్ఞతగా సిఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, 8వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కందుల వసంతలక్ష్మి









(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 3)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం స్వయంగా వారి ఇండ్లకు వెళ్లి పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో కొనకనమిట్ల మండలం నుంచి బొజ్జ పూజితరెడ్డి (నాగిరెడ్డిపల్లి)కి రూ.21,207, అయిత వెంకటేశ్వర్లు (తువ్వపాడు) కి రూ.73,916, ముప్వ పెద్ద కాశయ్య (వద్దిమడుగు)కి రూ.1,09,914, చింతలపూడి శ్రీను (వద్దిమడుగు)కి రూ.40వేలు, అమ్మోరు వెంకటేశ్వర్లు (వాగేమడుగు)కి రూ.41,755, నాగిరెడ్డి తేజ విష్ణువర్ధన్‌రెడ్డి (నాగిరెడ్డిపల్లె)కి రూ.31,278, పొనుగోటి తిరుపతిరెడ్డి (కొత్తపల్లి)కి రూ.71,370, ఈర్ల చెన్నమ్మ (కొనకనమిట్ల)కి రూ.42,450, నువ్వా రాజేశ్వరి (చిన్నారికట్ల)కి రూ.44,664, కైపు నాగేశ్వరమ్మ (మునగపాడు)కి రూ.1,15,000లు మొత్తంగా రూ.5,91,554ల చెక్కులను వారికి అందజేసి వారి బాగోగులు అడిగి తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమవరం మెయిన్స్ ఏపీపీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిశీలకులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 3)

జిల్లా పరిశీలకులు, డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ బుధవారం అకడమిక్ మానిటరింగ్‌లో భాగంగా భీమవరం మెయిన్స్ , భీమవరం ఏఏపి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. టీచర్స్ హాండ్‌బుక్, విద్యార్థుల అసెస్‌మెంట్ బుక్‌లెట్లు, వర్క్‌బుక్స్, హెచ్‌పిసిలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఎంట్రీల పై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్‌లు తప్పనిసరిగా ఉపయోగించాలి. రిఫ్లెక్షన్స్ డెయిరీ ఐటమ్స్ హాసి హెచ్‌ఎం ద్వారా అప్రువల్ చేయించుకోవాలని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను తరగతి వారిగా చెక్ చేసి తెలుగు సబ్జెక్ట్ లో బాగా వెనుకబడి వున్నారని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ స్కిల్స్ పై బాగా దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిఎఫ్ఎల్ఎన్ సర్వేను మానిటరింగ్ చేసారు. మెగా పిటిఎం అనంతరం విస్తృతంగా తనిఖీలు వుంటాయన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య, సిఆర్‌పి అమూల్య, తదితరులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ దంపతులు









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిశంబర్ 3)
వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు బుధవారం సాయంత్రం నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి దంపతులు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో జీవీ దంపతులు నియోజకవర్గంలోని విద్యారంగం పురోగతి, పాఠశాలల్లోని సమస్యలు, విద్యార్థుల భవిష్యత్తు పై చర్చించారు. ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలు, తమ అనుభవాలను, ఎదుర్కొంటున్న సవాళ్లను, మరియు విద్య మెరుగుదలకు సంబంధించిన సలహాలను తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో స్టేట్ ఫస్ట్, జిల్లా ఫస్ట్ వచ్చిన విద్యార్థులకి బహుమతులు ఇచ్చి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను కూడా ప్రోత్సహించి సత్కరించటం జరుగుతుందని తెలిపారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని, వారి సహకారంతోనే నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతామని జీవీ తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి మరియు వారి అభ్యున్నతికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 70 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 3)
కొరిశపాడు మండలం మణికేశ్వరం గ్రామంలోని ఎస్సీ కాలనీలకు చెందిన దాదాపు 400మందికి, ముస్లిం వర్గానికి చెందిన 70 మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం నివాసం ఉంటున్న కాలనీలో అంతర్గత రోడ్లు మరమ్మతులు,మరుగు కాల్వలు లేకపోవడం, కొద్దిపాటి వర్షానికి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని, నివేశ స్థలాల సమస్యలను పరిష్క రించి ఆదుకోవాలని కోరుతూ యర్రబాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా, మాధ్యూస్, రవీంద్ర, ప్రసాద్, బడావలి, బలరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 3)
మండలంలోని ఎండూరివారి పాలెం గ్రామంలో రైతుసేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రంను ఓపెన్ చేసారు. త్రిపురాంతకం మండలంలో దుపాడు -1,త్రిపురాంతకం, వెల్లంపల్లి, విశ్వనాధపురం, కంకణాలపల్లి, ఎండూరి వారిపాలెం, పాత అన్నసముద్రం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో వున్నాయి, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ రోజు ఎండూరివారి పాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఓపెన్ చేయ్యటం జరిగింది వరి కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ 'రకము క్వింట (100) రూ. 2,389లు, 75 కేజీల బస్తా రూ. 1,792లు, గ్రేడ్ 'బి' రకము క్వింట (100) రూ. 2,369లు, 75 కేజీల బస్తా రూ. 1,777లు కావున రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వార వరి ధాన్యం అమ్మోకోవాలని దళారీ చేతుల్లో మోసపోవద్దు అని కోరుతున్నామన్నారు. ధాన్యం కొన్న 6 గంటలకే రైతు అకౌంట్‌లో నగదు జమ చెయ్యటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో వెంకట శివ రామక్రిష్ణరెడ్డి, తాసిల్దార్ క్రిష్ణ మోహన్‌రావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి సంగమేశ్వరరెడ్డి, త్రిపురాంతకం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, గుత్తా శ్రీనివాస్ చౌదరి (చంటి), దూదిపల్లి వెంకటేశ్వర్లు, రైతు గుర్రం సునీల్, గుత్తా సత్యనారాయణ, పీఏసీఎస్ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 3)
ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ ఎన్జీవో హెూమ్ ప్రాంతం నందు కొంత మంది ప్రజలు రోడ్డు వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి బుధవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్ధన్ తెలియజేస్తూ ఆక్రమణలు అన్ని తొలిగించి ప్రజలు నడవటానికి ఇబ్బంది లేకుండా 6 అడుగుల రోడ్డు ఒక్క నెలలో పూర్తి చేసి ఏర్పాటు చేయాలి అన్ని అధికారులకు ఆదేశించడం జరిగినది. నష్టపోతున్న ప్రజలకు టీడీఆర్ బాండ్లు రూపంలో వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు బాబురావు, కాశీరావు, పొన్నారసు మురళి, అధికారులు పాల్గొన్నారు.





# రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 3)
యర్రగొండపాలెం పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈరోజు సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం రైతులకు పంటలపై పలు అవగాహన, సలహాలను అందజేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నూతన ఒరవడికలతో టెక్నాలజీని కూటమి ప్రభుత్వం రైతులకు పరిచయం చేసి అధిక లాభర్జనకు సాయపడుతున్నామన్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు గారు, టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , వ్యవసాయ శాఖ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వికసించే పువ్వులు విభిన్న ప్రతిభావంతులు





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 3)
విభిన్న ప్రతిభావంతులు వికసించే పువ్వులతో సమానమని,ప్రత్యేక అవసరాలను అందించడం ద్వారా వారినుండి అసాధారణ ప్రజ్ఞను ప్రతిబింబించవచ్చని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. స్థానిక బోర్డు స్కూల్ భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యలు, సహనం, సవాళ్ళు సామాజిక సర్దుబాటు తదితర అంశాలను ఉదహరిస్తూ విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పై జాలి చూపడంకన్నా జాగృతిపరచడం ద్వారా చిన్నారుల్లో అంతర్లీనమైవున్న ఆత్మవిశ్వాసాన్ని తట్టి లేపవచ్చని తెలిపారు. అనంతరం ప్రత్యేక ఉపాధ్యాయులు క్రాంతి కుమార్, అరుణ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ సంధ్య మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులను బడి బాట పట్టించి వారి భవితకు బాసటగా నిలవాలని,సాధనతో సత్ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు వర్తించే పథకాలు,అవకాశాలను వివరిస్తూ, సమ్మిళిత విద్య సమగ్ర స్వరూపాన్ని కళ్లకు కట్టారు. ఈ సందర్భంగా ఆట పాటలతో పలు పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులతో బారీ ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఖుర్షీద్ తహ్మీన్ విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడులో ఘనంగా 'రైతన్న మీకోసం' కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, డిసెంబర్ 3)
ఉప్పలపాడు గ్రామంలో రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని 'రైతన్న మీకోసం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ కృష్ణ యాదవ్ పశు పోషకులకు ఉచితంగా అందించే ప్రత్యేక స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి రోడ్డా వీరాంజనేయ రెడ్డి, ఏఓ ఆంజనేయ నాయక్, బత్తుల గోవిందరాజులు, సొసైటీ డైరెక్టర్ పరబ్రహ్మ రెడ్డి, రాయల్ శ్రీకాంత్, రెడ్డి వెంకట రత్నం, హౌసింగ్ ఏఈ యలమంద, సిరీ కల్చర్ అధికారి నాగిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ అధికారి తిరుపతిరావు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు యోగేశ్వరరావుతో పాటు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 3)
సంక్రాంతి రైతు సంబరాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగకు జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు బల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడానికి ఎమ్మెల్యే సిద్ధమయ్యారు. బుధవారం ఎర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో స్విమ్మింగ్ పూల్ దగ్గర గ్రౌండ్ ను ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయనతోపాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు ముసలారెడ్డి, గంట రమణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు సేనా రెడ్డి, ఎంపీపీ అంజిరెడ్డి, సుబ్బయ్య, నాయకులు సర్పంచులు సుబ్బారెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# త్రిపురాంతకంలో రైతన్న మీకోసం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిసెంబర్ 3)
రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమం సీఎం లైవ్ వీడియో ప్రచూరితం చేయడం జరిగింది. త్రిపురాంతకం మండల కేంద్రంలో బి. సంగమేశ్వరరెడ్డి గారి ఆధ్వర్యంలో త్రిపురాంతకం రైతు సేవ కేంద్రం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన అంశాలన్నీ క్లుప్తంగా విక్షించి. ఈ కార్యక్రమన్ని విజయవంతం చెయ్యటం జరిగింది. గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు. రైతులకు కూడా చెప్పిన అంశాలను వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతులకు కొన్ని సలహాలు సూచనలు అవి అన్ని రైతులకి చేరవేసి రైతులను లాభసాటిగా వ్యవసాయం చేసుకునే విధంగాచేశారు మారుస్తామని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వల రాజు, మాజీఎంపీటీసీ నరసయ్య, నీటి సంఘం అధ్యక్షులు రామిరెడ్డి, అధికారులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.